# జీవించు.. జీవితాన్నివ్వు


కార్యక్రమంలో పాల్గొన్న యదు కృష్ణ, కంటోన్మెంట్ బోర్డ్ సీఈఓ మధుకర్ నాయక్ తదితరులు

**ఘనంగా బీవైఎస్ స్థాపక దినోత్సవ**

**సాక్షి,సిటీ బ్యూరో:** భారతీయ యోగ్ సంస్థాన్ (బీవైఎస్,) 58వ స్థాపక దినోత్సవాన్ని ఆదివారం ఉదయం ఘనంగా జరుపుకున్నారు. సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ వద్ద గల పికెట్ పార్కు వేదికగా ఈ కార్యక్రమం జరిగింది. తొలుత పార్కు లో యోగా సాధన చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బీ వై ఎస్ హైదరాబాద్ (వెస్ట్ ) అధ్యక్షుడు ఆర్ ఆర్ యదు కృష్ణ మాట్లాడారు. వసుదైవ కుటుంబం భావనతో 'జీవించు, జీవితాన్ని ఇవ్వు' నినాదంతో ప్రతి ఒక్కరి ఆనందం కోసం, సమానత్వం కోసం బీ వై ఎస్ పనిచేస్తుందని, దేశ విదేశాల్లో ఈనాడు 4 వేలకు పైగా బీ వై ఎస్ కేంద్రాలు పనిచేస్తున్నాయని ఆయన చెప్పారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ ముఖ్య కార్య నిర్వహణాధికారి ( సీఈఓ) మధుకర్ నాయక్ మాట్లాడుతూ, కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని పార్కుల్లో భారతీయ యోగ్ సంస్థాన్ శాఖలు చేస్తున్న కృషిని అభినందించారు. ఎంతోమంది సాధకులు శిక్షణ పొందుతూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం స్ఫూర్తిదాయకమని అన్నారు ముఖ్యఅతిథి డాక్టర్ ఆనంద ప్రభు, చీఫ్ పాట్రాన్ బ్రిజ్‌లాల్ కపాడియా తదితరులు పాల్గొని సాధకులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సికింద్రాబాద్ వ్యాప్తంగా ఉన్న బీ వై ఎస్ సాధకులు పాల్గొని యోగాభ్యాసం చేశారు. హరినాథ్ రెడ్డి , పి. రాజేశ్వర్, శ్రీనివాస్, ప్రొఫెసర్ శ్రీధర్ రావు, మోహన్ లాల్ జీ తదితరులు పాల్గొన్నారు.

## నివేదితకు అండగా ఉండండి: రాగిడి


వాకర్స్‌తో మాట్లాడుతున్న రాగిడి, ఎమ్మెల్యే మర్రి, నివేదిత

**రసూల్‌పురా:** కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నివేదితకు నియోజకవర్గ ప్రజలు అండగా ఉండి భారీ మెజారిటీ గెలిపించాలని మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన కంటోన్మెంట్ నియోజకవర్గం బొల్లారం పార్క్‌లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, నివేదితతో కలిసి వాకర్స్‌తో మాట్లాడారు. గత పదేళ్లలో ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ పలు సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ప్రజలు తాగు నీటి కోసం అల్లాడుతున్నారని ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నామని ప్రజలను మభ్యపెడుతూ పరిపాలన చేస్తున్నారని ఆరు గ్యారంటీలపై ప్రజలు నిలదీస్తారనే భయంతో బీఆర్ఎస్ పాలనపై బురద జల్లుతున్నారని మర్రి రాజశేఖర్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్‌తోనే ప్రజలందరికి న్యాయం జరుగుతుందని లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యులు లోకనాథ్, వార్డు అధ్యక్షుడు రవికుమార్, మురళి యాదవ్ పాల్గొన్నారు.

## పురస్కారాలతో రెట్టింపు ఉత్సాహం

**హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పెరుగు శ్రీసుధ**


పురస్కార గ్రహీతలతో హైకోర్టు న్యాయమూర్తి శ్రీసుధ

**సనత్‌నగర్:** 'విశ్వగురు వరల్డ్ రికార్డ్స్' ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం ఆదివారం బేగంపేట టూరిజం ప్లాజాలో ఘనంగా నిర్వహించారు. సంస్థ సీఈఓ సత్యవోలు రాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పెరుగు శ్రీసుధ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పనిచేసే వారిని మరింత ఉత్సాహంగా పనిచేసేలా ఈ అవార్డులు ప్రేరేపిస్తాయన్నారు. సేవా రంగంలో ఉన్నవారిని గుర్తించి పురస్కారాల ప్రదానోత్సవానికి ముందుకు వచ్చిన విశ్వగురు సంస్థను అభినందించారు. మాజీ కలెక్టర్ లక్ష్మీకాంతం, పాఠశాల విద్య జాయింట్ డైరెక్టర్ పాన్నూరు మదన్‌మోహన్ మాట్లాడుతూ.. ఏ వృత్తిలో ఉన్నా నిబద్ధత కనబరచడం ద్వారా గుర్తింపు లభిస్తుందన్నారు. దీనికి తోడు సేవాభావాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త, ఆర్కే గ్రూప్ సీఎండీ గుమ్మి రాంరెడ్డి, విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ టీమ్ సభ్యులు రవిచరణ్, పూజిత, కిషోర్‌కుమార్, డాక్టర్ ఎంఆర్ఎస్ రాజు, సారంగపాణి, యాదయ్య, విజయ్‌కుమార్, కృష్ణాది శేషు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా సుధాకర్


సుధాకర్‌ను అభినందిస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

**సికింద్రాబాద్:** వారాసీగూడ ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ ఎన్నికలు ఆదివారం నామాలగుండు బీఎస్ఆర్ గార్డెన్‌లో జరిగాయి. ఆర్యవైశ్య సంఘం సర్వసభ్య సమావేశంలో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా పోటీ చేసిన కూరాకుల సుధాకర్ సమీప ప్రత్యర్థి కాచం రాముపై గెలుపొందినట్టు ఎన్నికల అధికారి చల్లా ప్రకాష్ ప్రకటించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. ఆర్యవైశ్యుల అభివృద్ధికి పాటు పడడంతోపాటు, సంఘం సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్, అల్లాడ హరీశ్‌రావు, పాలూరి సురేశ్, బెజుగాం శ్రీనివాస్, పోకల మధుకర్, నరసింహారావు పాల్గొన్నారు.

## ఆలయాలను సందర్శించిన విశాఖ శారదా పీఠాధిపతులు


ఉజ్జయినీ మహంకాళి దేవాలయంలో స్వరూపానందేంద్ర స్వామి

**రాంగోపాల్‌పేట్:** విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి ఆదివారం సికింద్రాబాద్‌లోని ఉజ్జయినీ మహంకాళి దేవాలయం, గణపతి దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహంకాళి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం వారు కొత్తగా శ్రీచక్ర కుంకుమార్చన, అమ్మవారి సుప్రభాతం పూజలను భక్తుల సమక్షంలో ప్రారంభించారు. సాయంత్రం బల్కంపేట అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ మనోహర్‌రెడ్డి, చైర్మన్ పరమేశ్వర్ ఓదెల సత్యనారాయణ, ఈఓ వినోద్ పాల్గొన్నారు.

## దానంను కలిసిన లష్కర్ నాయకులు



**సికింద్రాబాద్:** సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌ను ఆదివారం పలువురు నాయకులు కలిసి మద్దతు ప్రకటించారు. త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించేందుకు తమవంతు కృషి చేస్తామని తెలిపారు. నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్‌రావు, నేతికార్ సురేశ్‌లాల్, మాజీ కార్పొరేటర్ రత్నకుమారి, పార్టీ నాయకులు దేవేందర్‌రెడ్డి, శాస్త్రి, మహ్మద్ జహంగీర్, కరీం, పాల్, వేణుగౌడ్ యాదగిరి, రాజు, కరీం దానం నాగేందర్‌ను కలిశారు.


అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న వెన్నెల, మైనార్టీ నాయకులు అయూబ్‌ఖాన్, ఎంఏ హరూన్, జమీల్


జయంతి వేడుకల్లో పాల్గొన్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత


ఆదయ్యనగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

# మహనీయుడికి ఘన నివాళి

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి సందర్భంగా సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లోని ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. డా. అంబేద్కర్ యావత్ దేశానికి స్ఫూర్తి ప్రదాత అని ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సభ్యులు, యువకులు పలు కూడళ్లలో అంబేద్కర్ చిత్రపటాలు ఏర్పాటు చేసి నివాళులర్పించారు.

సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ జోన్ల బృందం


నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్, కార్పొరేటర్ సామల హేమ


జయంతి వేడుకల్లో పాల్గొన్న మందకృష్ణ మాదిగ


అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కోట నీలిమ


నివాళి అర్పిస్తున్న కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి


అన్నదానం చేస్తున్న నాగులూరి సాయిబాబా


అంసా అధ్యక్షులు సైదులు ఆధ్వర్యంలో..


అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మన్నె క్రిషాంక్


కేక్ కట్ చేస్తున్న జంపన ప్రతాప్


రసూల్‌పురాలో..


జయంతి వేడుకల్లో పాల్గొన్న మర్రి శశిధర్‌రెడ్డి


అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మీ


కార్ఖానలో అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన జయంతి కార్యక్రమంలో గజ్జెల నాగేష్


లాలాపేటలో..



బండమైసమ్మనగర్‌లో..


రాణిగంజ్‌లో కార్పొరేటర్ చీర సుచిత్రశ్రీకాంత్


తార్నాకలో చింతల్ లక్ష్మీన్ ఆధ్వర్యంలో..


గాంధీఆస్పత్రిలో..


నివాళి అర్పిస్తున్న మహంకాళి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు


బల్కంపేటలో నివాళులర్పించిన ఎల్లమ్మ దేవాలయం ఈఓ నాగరాజు


అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు


ఎంసీఆర్ ప్రజాసేవ ఆధ్వర్యంలో..

## నిర్భయంగా ఓటేయాలి



**బౌద్ధనగర్:** ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ఒత్తిళ్లు లోనుకాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని చిలకలగూడ ఏసీపీ జైపాల్‌రెడ్డి సూచించారు.లోకసభ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం వారాసీగూడ, బౌద్ధనగర్, అంబర్‌నగర్,కౌసర్ మసీద్, ఎల్ఎన్‌నగర్ సంజీవ్‌పురం, న్యూఅశోక్‌నగర్ తదితర ప్రాంతాలలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. నిర్భయంగా ఓటేయాలన్నారు. ఇన్‌స్పెక్టర్లు సైదులు,అనురుద్, ఎస్ఐలు సుధాకర్, సునిత, కిశోర్ పాల్గొన్నారు.

## బీజేపీని గెలిపించాలి



**పద్మారావునగర్:** సికింద్రాబాద్ రాణిగంజ్ ఓల్డ్ బోయిగూడ ప్రాంతంలో ఆదివారం బీజేపీ నాయకులు బూత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బూత్ నెంబర్ 56, 57, 58 పరిధిలోని ఇళ్లను సందర్శించి కరపత్రాలను అందజేశారు. కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బీజేపీని ఆశీర్వదించాలని కోరారు. సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేస్తున్న కిషన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. మనోహర్, ప్రభాకర్, శ్రీనివాస్ గౌడ్, సంతోష్, యశ్వంత్, శ్రీనివాస్, అశ్వినీ పాల్గొన్నారు.

## శ్రీలంకబస్తీలో కార్డన్ సెర్చ్

**సనత్‌నగర్:** బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని రసూల్‌పురా శ్రీలంక బస్తీలో ఆదివారం సాయంత్రం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. బస్తీలోని ప్రతి వీధిలో తనిఖీలు చేపట్టి సరైన పత్రాలు లేని 36 వాహనాలను సీజ్ చేశారు. అనుమానిత వ్యక్తుల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. ఇద్దరు రౌడీషీటర్లను అదుపులోకి తీసుకుని హెచ్చరించారు. బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణమూర్తితో పాటు బేగంపేట ఇన్‌స్పెక్టర్ రామయ్య, బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి, డీఐలు మల్లేశం, సర్దార్ నాయక్, ఎస్ఐ గంగాధర్, శ్రీరాములు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓయూ చరిత్రలో జార్జిరెడ్డిది చెరగని ముద్ర



**ఉస్మానియా యూనివర్సిటీ:** సైన్స్ కాలేజీ ఫిజిక్స్ విభాగం పూర్వ విద్యార్థి దివంగత విద్యార్థి నేత జార్జిరెడ్డిది ఓయూ చరిత్రలో చెరగని ముద్ర అని పలువురు నేతలు కొనియాడారు. ఆదివారం ఆయన 52వ జయంతి సందర్భంగా జార్జి మిత్రులు, పీడీఎస్‌యూ పూర్వవిద్యార్థి నేతలు, వివిధ పీడీఎస్‌యూల ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజీ నుంచి ఇంజినీరింగ్ కాలేజీ కిన్నెర హాస్టల్ వరకు మార్నింగ్ వాక్ చేపట్టి ఆయనను హత్య చేసిన ప్రదేశంలో నివాళి అర్పించారు.

## నిరాశ్రయులకు అన్నదానం

**బన్సీలాల్‌పేట్:** సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లోని రోడ్లు, ఫుట్‌పాత్‌లపై జీవనం సాగిస్తున్న వారికి సైకి ఫౌండేషన్ నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ఆదివారం నాటికి 250వ రోజుకు చేరుకుంది. సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి, బోయిగూడ, ముషీరాబాద్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల్లోని అనాథలకు ఆహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు సంజీవరావు, పావనీ మాట్లాడుతూ.. మానవ సేవే మాధవ సేవ అన్న స్ఫూర్తిగా ఈ కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు కీర్తి, కుషికోమల్, మానస, నేహా, హరీష్‌కుమార్, అఖిల్, జతిన్, గౌతమ్, వంశీ పాల్గొన్నారు.



## నేటి నుంచి పద్మారావు ప్రచారం

**సికింద్రాబాద్:** బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి, ఎమ్మెల్యే టీ.పద్మారావుగౌడ్ ఈ నెల 15 నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. సికింద్రాబాద్ నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన పద్మారావుగౌడ్ ఎన్నికల ప్రచారాన్ని బౌద్ధనగర్ డివిజన్ పార్సీగుట్ట నుంచి ప్రారంభించారు. ఈ ఎన్నికల్లో నాలుగుమార్లు విజయం సాధించిన పద్మారావుగౌడ్ అదే సెంటిమెంట్‌ను జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ పాటించి ఫలితాలు రాబట్టారు. ప్రస్తుతం ఆయన సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా బీఆర్ఎస్ నుంచి బరిలోకి దిగుతున్న విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని సైతం ఇక్కడి నుంచే ప్రారంభిచనున్నట్టు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పూజ



**లాలాపేట:** తార్నాక డివిజన్ లాలాపేటలోని శివాలయంలో ఆదివారం అయ్యప్ప పూజను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మణికంఠం అసోసియేషన్ లక్ష్మణ్ గురుస్వామి, శ్రీధర్ గురుస్వాముల ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజలో మాజీ మేయర్ బండా కార్తీకచంద్రారెడ్డి పాల్గొని మాట్లాడారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో అందరి జీవితాల్లో సుఖాలు కలగాలని ఆకాంక్షించారు.

## రైలుకింద పడి వ్యక్తి ఆత్మహత్య

**సికింద్రాబాద్:** ఆర్థిక సమస్యలతో జీవితంపై విరక్తి చెందిన ఓ వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న ఘటన సికింద్రాబాద్ రైల్వే పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. నాచారం శ్రీరాంనగర్‌కు చెందిన ఎం.భాస్కర్‌గౌడ్ (42). కూలి పనులకు సరిగా వెళ్లని కారణంగా ఆర్థిక సమస్యలు ఎదురయ్యాయి. ఈ క్రమంలో ఇంట్లో గొడవలు మొదలవ్వడంతో ముగ్గురు కూతుళ్లను తీసుకుని భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. జీవితంపై విరక్తి చెందిన భాస్కర్‌గౌడ్ సోమవారం మౌలాలి-చర్లపల్లి రైల్వేస్టేషన్ల మధ్య వేగంగా వస్తున్న రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు.